SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 25 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | బుధవారం 15-04-2026

## అమరావతి డిజైన్ల పేరుతో
# రూ. 400 కోట్ల అవినీతి

### అమరావతి అవినీతి చూసి దేవుళ్లు కూడా భయపడతారు

- అమరావతి గురించి పదే పదే మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల గురించి ఏనాడైనా మాట్లాడారా? అని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి బుగ్గన ం రాజేంద్రనాథ్ ప్రశ్నించారు.
- కేవలం అమరావతి డిజైన్ల పేరిట వందల కోట్ల అవినీతి జరుగుతోందని అంటున్నారాయన



అమరావతి గురించి పదే పదే మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల గురించి ఏనాడైనా మాట్లాడారా? అని వైఎస్సార్‌సీపీ నేత, మిగతా 2లో

---

డీలిమిటేషన్' ముప్పు ముంగిట ఉంది.. తమిళనాడుకు ద్రోహం చేస్తే ఊరుకోం



దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం..

ఉమ్మడి పోరాటానికి పిలుపు..

ప్రస్తుతం సౌత్ రాష్ట్రాల్లో డీలిమిటేషన్ పై జోరుగా ప్రచారం సాగుతోంది.

ప్రస్తుతం సౌత్ రాష్ట్రాల్లో డీలిమిటేషన్ పై జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.నియోజకవర్గాల పునర్విభజన అంశం ఇప్పుడు తమిళనాడు గుమ్మం వరకు చేరుకుందని, ఇది రాష్ట్ర భవిష్యత్తుకు పెను ప్రమాదమని హెచ్చరిస్తూ ఆయన మిగతా 2లో

---

## కుంభమేళా తరహాలో
# గోదావరి పుష్కరాల నిర్వహణ

### ఘాట్ల ఆధునీకరణ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి

- 2027లో వచ్చే గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం
- 10 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా - భద్రతకు అగ్రతాంబూలం
- త్వరలోనే రాజమహేంద్రవరంలో కూటమి నాయకులతో గోదావరి పుష్కరాలపై సమీక్షా సమావేశం నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారని మంత్రి దుర్గేష్ వెల్లడి



అమరావతి/ మంగళగిరి:2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించినట్లు పర్యాటక శాఖ మంత్రి మిగతా 2లో

---

## ఇలా చేస్తే అమరావతికి తిరుగుండదు



- ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.
- రాజధానిపై కొత్త ప్రభుత్వం కసరత్తు చేస్తున్న వేళ, ఆయన సోషల్ మీడియా వేదికగా కొన్ని కీలక సూచనలు, హెచ్చరికలు జారీ చేశారు.
- అప్పుల డబ్బుతో, గొప్ప భ్రమలతో రాజధానిని రాత్రికి రాత్రే నిర్మించలేరని ఆయన స్పష్టం చేశారు.

ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజధానిపై కొత్త ప్రభుత్వం కసరత్తు చేస్తున్న వేళ, ఆయన సోషల్ మీడియా వేదికగా కొన్ని కీలక సూచనలు, హెచ్చరికలు జారీ చేశారు. అప్పుల డబ్బుతో, గొప్ప భ్రమలతో మిగతా 2లో

---

## మహిళా రిజర్వేషన్
# బిల్లుకు మద్దతివ్వండి

### ప్రజాస్వామ్య చరిత్రలో అపూర్వ ఘట్టం
### రాజకీయాలకు అతీతంగా.. ఆడబిడ్డల గౌరవం కోసం
### దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారు
### నారీ శక్తితోనే దేశాభివృద్ధి సాధ్యం
### 'నారీ శక్తి వందన్'కు మద్దతివ్వండి..

---

### దేశంలో తొలి క్వాంటం ఫెసిలిటీ సెంటర్ ప్రారంభం

- క్వాంటం రంగంలో ఏపీ సరికొత్త అధ్యాయం.. దేశంలోనే తొలి రిఫరెన్స్ ఫెసిలిటీ ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- క్వాంటం టెక్నాలజీ రంగంలో ఆంధ్రప్రదేశ్ సరికొత్త చరిత్ర సృష్టించింది.
- దేశంలోనే తొలిసారిగా క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీని ఏర్పాటు చేసిన రాష్ట్రంగా ఏపీ ఘనత సాధించింది.
- ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సదుపాయాలను మంగళవారం ప్రారంభించారు.
- ఈ ఆవిష్కరణతో క్వాంటం రంగంలో రాష్ట్రం కీలక ముందడుగు వేసినట్లయింది.
- కార్యక్రమంలో భాగంగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన '1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీ'తో పాటు, గన్నవరంలోని మేధా టవర్స్‌లో ఉన్న '1క్యూ క్వాంటం ఫెసిలిటీ'ని సీఎం ప్రారంభించారు.
- ఈ రెండు కేంద్రాలు క్వాంటం కంప్యూటింగ్ ఉపకరణాలను పరీక్షించే టెస్ట్ బెడ్స్‌గా పనిచేస్తాయి.

క్వాంటం టెక్నాలజీ రంగంలో ఆంధ్రప్రదేశ్ సరికొత్త చరిత్ర సృష్టించింది. దేశంలోనే తొలిసారిగా క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీని ఏర్పాటు చేసిన రాష్ట్రంగా ఏపీ ఘనత సాధించింది. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సదుపాయాలను మంగళవారం ప్రారంభించారు. ఈ ఆవిష్కరణతో క్వాంటం రంగంలో మిగతా 2లో



---

## అంబేద్కర్ పేరును పలకడం కాదు.. ఆశయాల ఆచరణే ముఖ్యం



- భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు.
- అంబేద్కర్ ఆశయాల కొనసాగింపుపై ఆయన చేసిన ట్వీట్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.
- 'అంబేద్కర్‌ని గుర్తు చేసుకోవడం అంటే ఆయన వారసత్వాన్ని అనుసరించడం కాదు.. ఆ ఆశయాలను ఆచరణలో పెట్టడం.

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాల కొనసాగింపుపై ఆయన చేసిన ట్వీట్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. మిగతా 2లో

---

## అమెరికా రూల్స్ బ్రేక్ చేసి ముందుకొచ్చిన నౌకలను పేల్చేస్తాం

- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరాయి. ఇరాన్‌పై అమెరికా విధించిన నౌకాదళ దిగ్బంధం ఏప్రిల్ 13, 2026 నుండి అమలులోకి వచ్చిన నేపథ్యంలో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అత్యంత కఠినమైన హెచ్చరికలు జారీ చేశారు.



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరాయి. ఇరాన్‌పై అమెరికా విధించిన నౌకాదళ దిగ్బంధం ఏప్రిల్ 13, 2026 నుండి అమలులోకి వచ్చిన నేపథ్యంలో, అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో

---

## 'అందుకే శాంతి చర్చలు విఫలం': నెతన్యాహు

- ఇస్లామాబాద్‌లో జరిగిన సుదీర్ఘ శాంతి చర్చల అనంతరం అమెరికా ప్రతినిధి బృందం అక్కడి నుంచి వెళ్లిపోయింది.



ఇస్లామాబాద్‌లో జరిగిన సుదీర్ఘ శాంతి చర్చల అనంతరం అమెరికా ప్రతినిధి బృందం అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఆ తరువాత అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో జరిపిన మిగతా 2లో

---

## మరో టెన్షన్.. నార్త్ కొరియా క్షిపణుల ప్రయోగం

- ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఉత్తర కొరియా ం మరో ప్రయోగం చేసింది.
- తమ దేశానికి చెందిన "చోయ్ హ్యోన్" అనే యుద్ధనౌక నుంచి రెండు స్ట్రాటజిక్ క్రూయిజ్ క్షిపణులు, మూడు యాంటీ-వార్‌షిప్ క్షిపణులను ప్రయోగించింది.



ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఉత్తర కొరియా మరో ప్రయోగం చేసింది. తమ దేశానికి చెందిన "చోయ్ హ్యోన్" అనే యుద్ధనౌక నుంచి రెండు స్ట్రాటజిక్ మిగతా 2లో

---

## కీలక భేటీకి ఎన్డీఏ సిద్ధం.. మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రధాన చర్చ




- ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ఉండవల్లిలోని నివాసంలో ఎన్డీఏ కూటమి పార్టీల అత్యున్నత స్థాయి సమావేశం బుధవారం సాయంత్రం జరగనుంది.
- ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలతో పాటు జాతీయ స్థాయి ప్రాధాన్యం ఉన్న విషయాలపై కూడా చర్చించనున్నారు. మిగతా 2లో

---

- అమరావతి వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.
- ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు, వారిలోని ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పేందుకు సమగ్రశిక్ష ఆధ్వర్యంలో ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు.
- విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల బృందం ఎవరెస్ట్ అధిరోహణకు వెళ్లడం దేశ చరిత్రలోనే ఇది మొదటిసారని నారా లోకేశ్ తెలిపారు.
- సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.
- ఏటా ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి, వారిని అన్నివిధాలా ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

## కసి, పట్టుదలతో ఎవరెస్ట్ శిఖరాలను
# అధిరోహించండి

### పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన పనినైనా సాధించవచ్చు
### నిరంతర తోడ్పాటు..
### సమగ్రశిక్ష - వినూత్న ముందడుగు



ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు, వారిలోని ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పేందుకు సమగ్రశిక్ష ఆధ్వర్యంలో ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు .విభిన్న

అమరావతి వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతిభావంతులైన విద్యార్థుల బృందం ఎవరెస్ట్ అధిరోహణకు వెళ్లడం మిగతా 2లో

---

## వైసీపీ ఉన్మాదాన్ని మించిన రాజకీయాలు చేస్తోంది



- వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీరు ఉగ్రవాదులకంటే దారుణంగా ఉందని వైసీపీ మంత్రి పార్ధసారథి అన్నారు.
- వైసీపీ ఉన్మాద రాజకీయాలు చేస్తోందని దుయ్యబట్టారు.
- ఉన్మాద రాజకీయాలు రాష్ట్ర భవిష్యత్తుకు పెనుముప్పుగా మారిందన్నారు

వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీరు ఉగ్రవాదులకంటే దారుణంగా ఉందని మిగతా 2లో

సీమకిరణం నంద్యాల కర్నూలు తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com



## చిన్నారి రఘువరన్ కు తలసేమియా వ్యాధి కోసం 1,00,000 రూపాయల చెక్కు అందజేత




**డోన్ టౌన్, ఏప్రిల్ 14,(సీమ కిరణం న్యూస్):** డోన్ కొండపేట కు చెందిన చిన్నారి రఘువరన్ తలసేమియా వ్యాధితో బాధపడుతూ బెంగళూరు నారాయణ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు ఆపరేషన్ నిమిత్తం 34,00,000 ఖర్చు అవుతుందని హాస్పిటల్ వారు చెప్పారు రఘువరన్ తండ్రి రామకృష్ణ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు పిల్లవాని ఆపరేషన్ కొరకు తన ఇంటిని అమ్మి కొంత డబ్బు పోగు చేసి సహాయం కోసం ద్రోణాచలం సేవా సమితిని కోరగా గతంలో పునర్విక వైద్య సహాయానికి దాతల ద్వారా వచ్చిన డబ్బుల లో 1,00,000 రూపాయలు మిగిలి ఉండగా దాతల సూచన మేరకు చిన్నారి రఘువరన్ కు వైద్యసహాయంగా 1,00,000 రూపాయల చెక్కును డోన్ టౌన్ సి.ఐ. ఇంతియాజ్ బాషా చేతుల మీదుగా అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో టౌన్ యస్.ఐ. శరత్ కుమార్ రెడ్డి మరియు ద్రోణాచలం సేవా సైనికులు షాదీఖాన రాజా, తాహేర్ బాషా, రమణ మాస్టర్,షబ్బీర్,ఫోటో గ్రాఫర్ బాబా,సుధాకర్,దాదాహుసేన్, రమణ, నాగరాజు లు పాల్గొన్నారు

## 2005 సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సు





**డోన్ టౌన్, ఏప్రిల్ 14,(సీమ కిరణం న్యూస్):** సమాచారకు చట్టంపై ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని సబ్ రిజిస్టర్ ఎస్ మహబూబ్ బాషా తెలిపారు. పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు ఈరోజు మంగళవారం సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్టర్ అధికారి ఎస్ మహబూబ్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వ సమాచారం కోసం ప్రజలు చేసుకొన్న విజ్ఞప్తులను సకాలంలో స్పందించడాన్ని సమాచార హక్కు చట్టం 2005 తప్పనిసరి చేసిందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయంలో అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు నిధుల వ్యయం పై మరియు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈసీలు దస్తావేజులు, నకలు, పాత రిజిస్టర్ ఎంట్రీలు ఆన్లైన్ రికార్డులు తదితర వివరాల కోసం సమాచారాన్ని త్వరగా శోధించడం పౌరులకు సమాచారాకు చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ పనితీరు జవాబుదారితనమును ప్రోత్సహించడం అవినీతిని నిరోధించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వం మరింత జవాబుదారీగా మరింత సేవలను అందించేందుకు సమాచార హక్కు చట్టం ఒక సాధనంగా ఉందని తెలియజేశారు. ప్రభుత్వ కార్యకలాపాల గురించి ప్రజలకు అవగాహన కలిగేలా చట్టంపై చైతన్యం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్లు కంప్యూటర్ ఆపరేటర్లు, సబర్డినేట్లు, సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డోన్ లో డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**డోన్ టౌన్, ఏప్రిల్ 14,(సీమ కిరణం న్యూస్):** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతినిపురస్కరించుకుని,డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి డోన్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమానత్వం, న్యాయం మరియు సామాజిక న్యాయ సాధనలో అంబేద్కర్ సేవలు అపారమని కొనియాడారు. దేశ రాజ్యాంగ నిర్మాతగా ఆయన అందించిన మార్గదర్శకత్వం ప్రతి పౌరునికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి

డీసీఎంఎస్ చైర్మన్

వై . నాగేశ్వరావు యాదవ్




ప్యాపిలి ఏప్రిల్ 14 (సీమ కిరణం న్యూస్) :దళితుల ఆశాజ్యోతి డాక్టర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి డీసీఎంఎస్ చైర్మన్ వై . నాగేశ్వరావు యాదవ్ స్థానిక పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ కమిటీ , ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరావు యాదవ్ పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలో వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. రాజ్యాంగ రూపశిల్పిగా ఆయన అందించిన మార్గదర్శకాలు అందరికీ ఆచరణీయమని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం కోసం అంబేద్కర్ పడిన శ్రమను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు యువకులు దూరంగా ఉండాలి

కర్నూలు నాల్గవ పట్టణ సిఐ విక్రమ సింహ్

కర్నూలు ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి వినియోగాన్ని అరికట్టడంపై ప్రత్యేక దృష్టి సారించిన కర్నూలు పోలీసులు మరియు ఈగల్ సిబ్బంది

ఇద్దరు యువకులను తమిళనాడులోని కాట్పాడి వద్ద ఉన్న న్యూ లైఫ్ కేర్ డీ-అడిక్షన్ సెంటర్ కు తరలింపు

డ్రగ్స్‌కు బానిసైనట్లు ఎవరైనా కనిపించినట్లయితే డయల్ 112 లేదా ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు సమాచారం ఇవ్వాలి



**కర్నూలు క్రైమ్, ఏప్రిల్ 14, (సీమకిరణం న్యూస్) :** మత్తు పదార్థాలకు యువకులు దూరంగా ఉండాలని కర్నూలు నాల్గవ పట్టణ సిఐ విక్రమ సింహ్ అన్నారు. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ గారి ఆదేశాల మేరకు కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి వినిగాన్ని అరికట్టే దిశగా గట్టి చర్యలు చేపట్టారు. గంజాయి సేవిస్తూ బానిసలైన ఇద్దరు యువకులను కర్నూలు, కల్లూరు మండలంలోని కస్తూరినగర్ , వినాయక్ ఘాట్ దగ్గర ఉన్న సెంట్రల్ ప్లాజా వద్ద ఈగల్ సిబ్బంది గుర్తించారు. కర్నూలు నాలుగో పట్టణ సీఐ విక్రమ సింహ ఆధ్వర్యంలో, ఈగల్ టీం ఎస్సై సుజన్ కుమార్, హెచ్‌సీ ఎలీసా సంయుక్తంగా స్పందించి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు వచ్చిన సమాచారం పై వెంటనే స్పందించిన పోలీసులు, యువకుల ఆరోగ్యం మరియు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, వారి తల్లిదండ్రుల అనుమతి మరియు సహకారంతో శిక్షాత్మక చర్యల కంటే సరిదిద్దే దిశగా ముందడుగు వేసి, వారిని తమిళనాడులోని కాట్పాడి వద్ద ఉన్న న్యూ లైఫ్ కేర్ డీ-అడిక్షన్ సెంటర్ కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ విక్రమ సింహ గారు మాట్లాడుతూ యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడడం పోలీసుల ముఖ్య బాధ్యత అని తెలిపారు. గంజాయి వంటి డ్రగ్స్ వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతోందని, ఒకసారి ఎన్ డి పి ఎస్ చట్టంలో కేసు నమోదైతే ఉద్యోగ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గంజాయి పీల్చినా, పెంచినా, పంపిణీ చేసినా కఠిన శిక్షలు ఉంటాయని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లలు ఒంటరిగా ఉండటం, ఇంటికి ఆలస్యంగా రావడం, కళ్లలో ఎర్రదనం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపించినప్పుడు అప్రమత్తంగా ఉండి, వారితో సమయం గడపాలని, సానుభూతితో మాట్లాడాలని తెలిపారు. నిర్లక్ష్యం చేస్తే కుటుంబాలకు తీవ్ర నష్టం కలగవచ్చని హెచ్చరించారు. డ్రగ్స్‌కు బానిసైన వారు ఎవరైనా కనిపించినట్లయితే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మత్తు మాదక ద్రవ్యాల వినియోగం నుండి యువతను దూరంగా ఉంచి, మంచి మార్గంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కలిసికట్టుగా కర్నూలు జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని కర్నూలు ప్రజలను కర్నూలు నాల్గవ పట్టణ సిఐ విక్రమ సింహ్ కోరారు.

# ఆధునిక వైద్య సేవలు అందిచడం మా ప్రభుత్వం ధ్యేయం








కర్నూలు మెడికల్ కాలేజీలో ఆధునిక వి.ఆర్.డి.ఎల్ ల్యాబ్ భవనం ప్రారంభం

కర్నూలు "సూపర్ సిక్స్" లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కృషి

పరిశ్రమలు వాణిజ్యం మరియు ఫుడ్ ప్రోసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ గుప్తా

**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 14, (సీమకిరణం న్యూస్) :** ఆధునిక వైద్య సేవలు అందించడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని పరిశ్రమలు వాణిజ్యం మరియు ఫుడప్రోసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ గుప్తా వీడిఆర్ఎల్ ల్యాబ్ భవనం ప్రారంభం సందర్భంగా పేర్కొన్నారు. మంగళవారం ఉదయం కర్నూలు మెడికల్ కాలేజీలో అత్యాధునిక సదుపాయాలతో రూ 66 లక్షలు ఖర్చుతో నిర్మించిన వి.ఆర్.డి.ఎల్ (VRDL) ల్యాబ్ భవనం ను మంత్రి టి జి భరత్ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ల్యాబ్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతున్నది ఎన్డీయే ప్రభుత్వంతోనేనని పేర్కొన్నారు. కర్నూలు ప్రభుత్వాసుపత్రి ఇప్పటికే రోగులకు అందిస్తున్న మంచి సేవల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకుందని సిబ్బంది ని అభినందించారు. ఆస్పత్రి అభివృద్ధి కోసం మరిన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఆస్పత్రిలో సి ఎస్ ఆర్ నిధులు వెచ్చించి ముఖ్యంగా రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు వెంటిలేటర్లు, అల్ట్రాసౌండ్ యంత్రాల ఏర్పాటు చేయనున్నట్లు, ప్రమాదకర స్థితిలో ఉన్న 21 భవనాల స్లాబ్‌లను బలపరచే పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. మెడికల్ కాలేజీలో 70 సెంట్ల స్థలం లో విదేశాల్లో ఉన్న డాక్టర్ ల నిధులు రూ 50 కోట్ల వ్యయంతో ఆధునిక నాలెడ్జ్ సెంటర్, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. విద్యార్థులకు ఉన్నత స్థాయి విద్యా వసతులు కల్పించడం ద్వారా వైద్య రంగంలో నైపుణ్యాన్ని పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. కర్నూలు సూపర్ సిక్స్ లో భాగంగా ఒకటి అయిన ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కోసం తాను అహర్నిశలు కృషి చేస్తున్నానని మంత్రి భరత్ గుప్తా స్పష్టం చేశారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

**కర్నూలు ఆసుపత్రిని రాష్ట్రంలో అత్యుత్తమ వైద్య కేంద్రంగా తీర్చిదిద్దడం లక్ష్యం**

**కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు**

ఈ సందర్భంగా కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ... కర్నూలు జనరల్ ఆసుపత్రి రాష్ట్రంలోనే అత్యధిక ఓపీ సేవలు అందిస్తున్న ప్రముఖ ప్రభుత్వ ఆసుపత్రిగా గుర్తింపు పొందిందన్నారు. రోజు వారీగా వేలాది మంది రోగులు ఈ ఆసుపత్రిని ఆశ్రయించడం ద్వారా ఇక్కడి వైద్య సేవల ప్రాముఖ్యత స్పష్టమవుతుందని తెలిపారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఇటీవల ఎంపీతో జరిగిన చర్చల్లో, కర్నూలు ఆసుపత్రి రాష్ట్రంలోనే అత్యధిక రోగులు వచ్చే ప్రధాన ఆసుపత్రిగా అభివర్ణించారని, ఇక్కడి వైద్యులు మరియు సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రశంసించారని పేర్కొన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం కేంద్ర నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ, మంత్రి సహకారంతో భూమి పూజ చేసిన ఆరు నెలలలోనే వి.ఆర్.డి.ఎల్ (VRDL) ల్యాబ్ నిర్మాణాన్ని పూర్తి చేయడం సంతోషకరమని తెలిపారు. ఇది వైద్య సేవల నాణ్యతను మరింత పెంచుతుందని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఆసుపత్రి అభివృద్ధి పనులు నిర్లక్ష్యం పాలయ్యాయని, ప్రారంభించిన పనులు నిర్ణీత గడువులో పూర్తికాలేదని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి టి.జీ భరత్ గుప్తా నాయకత్వంలో మరియు ఎంపీగా తాను పలుమార్లు ఆసుపత్రిని సందర్శించి సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి కృషి చేశామని తెలిపారు. సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా రూ.1.50 కోట్లతో వెంటిలేటర్ సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. అలాగే నర్సింగ్ కళాశాల విద్యార్థుల కోసం ఎం పి నిధుల తో ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందించడం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. కేవలం కర్నూలు జిల్లా మాత్రమే కాకుండా, పరిసర జిల్లాలు మరియు తెలంగాణ రాష్ట్రం నుండి కూడా పెద్ద సంఖ్యలో రోగులు ఇక్కడికి వస్తున్నారని చెప్పారు. గతంలో నిలిచిపోయిన క్యాన్సర్ యూనిట్‌ను తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చామని తెలిపారు. ఆసుపత్రిలో జరుగుతున్న నిర్మాణ పనులను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఏపీఎంఐడిసి అధికారులకు సూచించారు. కర్నూలు మెడికల్ కాలేజ్ సమీపంలో సంవత్సరాలుగా ప్రమాదాలకు కారణమైన బ్లాక్ స్పాట్‌ను మంత్రి సహకారంతో తొలగించడం ద్వారా ప్రజల ప్రాణాలను కాపాడగలిగామని



తెలిపారు. అధికారులు మరింత అంకితభావంతో పనిచేయాలని, ప్రజా ప్రతినిధులుగా అభివృద్ధి కార్యక్రమాల్లో పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. మంత్రి ఆధ్వర్యంలో కర్నూలును స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. కర్నూలు జనరల్ ఆసుపత్రి అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందరూ సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించగలమని ఎంపీ బస్తిపాటి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ , ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మంత్రిగారి హస్తాలతో భూమి పూజ జరుపుకున్న తరువాత భవనం నిర్మాణం వారి సహాయంతో త్వరగా పూర్తి అయ్యి ప్రజలకు అందుబాటులోకి రావడం శుభపరిణామని తెలియజేశారు. ల్యాబ్ ఇన్చార్జ్ డాక్టర్ రేణుక మాట్లాడుతూ ఈ భవనాన్ని పూర్తిగా స్టెరైజ్ చేసి భారీ లాబ్ పరికరాలను ఇందులోకి తీసుకొని వచ్చి మూడు నెలల్లోగా అన్ని సమకూర్చుకొని ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ ,జి జి హెచ్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి , డాక్టర్ హరి చరణ్,వి డి ఆర్ ఎల్ ల్యాబ్ ఇంచార్జి డాక్టర్ రేణుకా దేవి, హాస్పిటల్ కమిటీ మెంబర్ డాక్టర్ ప్రవీణ్, సాయి ప్రదీప్,రీజినల్ ఐ హాస్పిటల్ సూపర్డెంట్ సత్యనారాయణ రెడ్డి, స్టేట్ క్యాన్సర్ యూనిట్ డాక్టర్ ప్రకాష్, న్యూమరాలజీ వైస్ ప్రిన్సిపల్ శ్రీరాములు, ఏపీఎంఐడిసి ఇంజనీర్లు ఇందిర,చిరంజీవులు, జయరాం రెడ్డి పాల్గొన్నారు.

# కర్నూలు రైల్వే స్టేషన్ లో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు







డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన

సమాజ సేవకులు యువ నాయకుడు నౌషాద్

**కర్నూలు టౌన్, ఏప్రిల్ 14, (సీమకిరణం న్యూస్) :** కర్నూలు రైల్వే స్టేషన్ లో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ సేవకులు యువ నాయకుడు నౌషాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, గొప్ప సంఘ సంస్కర్త, ఆర్థికవేత్త మరియు న్యాయవాది డా. బి.ఆర్. అంబేద్కర్ వారు సమానత్వం, న్యాయం, స్వాభిమానానికి ప్రతీకగా నిలిచారన్నారు. వారు చూపిన మార్గం మన సమాజానికి మార్గదర్శకమని వివక్షలు లేని, ప్రేమతో నిండిన సమాజం కోసం వారు చూపిన మార్గంలో నడవడం మన అందరి బాధ్యత అన్నారు. నేడు వారి జయంతి సందర్భంగా వారిని స్మరిస్తూ కర్నూలు రైల్వే స్టేషన్ లో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నౌషాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మరియు మజీగా ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే స్టాఫ్, రైల్వే పోలీస్ సిబ్బంది. కర్నూలు మున్సిపాలిటీ ఎల్లప్ప, ఎం. ర్. పి. ఎస్ నాయకులు, చంద్ర, దినాకర్, శ్రీను. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కుమార్, అనిల్,నరసింహ రెడ్డి నగర్ యువకులు చిన్న, శాశాంక్, రాకేష్ , ఆటో యూనియన్ నాయకులు శ్రీనివాసులు,నాయడు. ట్రావెల్స్ అసోసియేషన్ ప్రసాద్, చిన్న వ్యాపార సంఘము నాయకులు ప్రసాద్ పాల్గొన్నారు.

# డోన్ రైల్వే స్టేషన్ నందు ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ జయంతి









**డోన్ టౌన్, ఏప్రిల్ 14,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణం రైల్వేటేషన్ నందు ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జన్మదినం సందర్భంగా పూలమాలలు వేసి జయంతి వేడుకలు జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డోన్ పట్టణం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు టి .ఈ రాఘవేంద్ర గౌడ్ మరియు రైల్వే అధికారులు, ఎంప్లాయిస్ పాల్గొనడం జరిగింది.

# ప్రమాదంలో గాయపడిన ఎన్టీఆర్ అభిమానికి రూ.15 వేలు ఆర్థిక సాయం




**డోన్ టౌన్, ఏప్రిల్ 14,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలో మానవత్వానికి నిదర్శనంగా నిలిచే ఘటన చోటుచేసుకుంది. తారకరామ నగర్‌కు చెందిన యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమాని ఆంజనేయులు ఇటీవల జరిగిన బైక్ ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న డోన్ ఎన్టీఆర్ సేవా సమితి సభ్యులు వెంటనే స్పందించి మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆయన వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం రూ.15,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు ఆంజనేయులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ సేవా సమితి అధ్యక్షులు కలచట్ల చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి విజయకుమార్ నాయుడు, సభ్యులు రామంజి, సుదర్శన్ సింగ్, కాలనీ వెంకట్, మిద్దపల్లె తిమ్మరాజు, ప్యాపిలి శివశంకర్, పండ్ల సురేష్, దేవరబండ వెంకటరాముడు, కొచ్చేరువు సుధాకర్, వెల్దుర్తి సుధాకర్, ఆర్. బుక్కాపురం రవికుమార్ గిరి తదితరులు పాల్గొన్నారు.

# డోన్ లో వైయస్సార్సీపి ఆధ్వర్యంలో ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ జయంతి



**డోన్ టౌన్, ఏప్రిల్ 14,(సీమ కిరణం న్యూస్) :** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బి . ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా డోన్ పట్టణంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు , ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి , నంద్యాల జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్ ,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ , పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి ,మండల అధ్యక్షుడు సోమేశ్ యాదవ్ , జడ్పీటీసీ రాజ్ కుమార్ ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామచంద్రుడు ,కురుకుంద హరి ,మలియాల శ్రీను ,సీనియర్ న్యాయవాది నాగభూషణం రెడ్డి ,మాజీ కౌన్సిలర్లు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో ఈ పువ్వులో ఉన్న రహస్యం తెలిస్తే అస్సలు వదలరు..! ఇది నిజం



ఈ మసాలా చర్మాన్ని ప్రకాశవంతంగా, ఆరోగ్యంగా మార్చడంలో సహాయపడుతుంది. ఈ మసాలా నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. స్టార్ సోంపును సాంప్రదాయకంగా దగ్గు, జలుబు, ఉబ్బసం వంటి శ్వాసకోశ సమస్యలకు చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు. స్టార్ పువ్వు రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవడం వల్ల పుష్కల పోషకాలు ఉంటాయి. శరీరానికి మేలు చేస్తాయి. స్టార్ అనైజ్ డైట్‌లో చేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలుసుకుందాం.. ఈ భారతీయ మసాలా దినుసు ఆరోగ్య ప్రయోజనాలు మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తాయి. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. స్టార్ సోంపు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

# వెల్దుర్తిలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు







**వెల్దుర్తి, ఏప్రిల్ 14, (సీమకిరణం న్యూస్):** వెల్దుర్తిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక కర్నూలు జిల్లా వెల్దుర్తిలోని పాత బస్టాండ్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు నాయకంటి గిడ్డయ్య మాదిగ ఆధ్వర్యంలో పూలమాలాలతో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 15వ జయంతి కార్యక్రమం నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకంటి గిడ్డయ్య మాట్లాడుతూ సామాజిక అసమానతుల తొలగించడం కోసం కుల నిర్మూలన జరగాలని ఎన్నో పోరాట చేయడం జరిగిందన్నారు. కుల నిర్మూలన అనేది అంబేద్కర్ ఆశయం అది కుల వ్యవస్థ రద్దు వలనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ దేశంలో అన్ని వర్గాల ప్రజలకు మత స్వేచ్ఛ ఉంటే కేవలం దళితులకు మాత్రమే మత స్వేచ్ఛ పోతుందని ఇది ఘోరమైన వివక్షత అని అన్నారు. రాజ్యాంగ దళితులకు మత స్వేచ్ఛను కల్పిస్తే 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు ఆ మత స్వేచ్ఛను అడ్డుకుంటున్నాయని అన్నారు. కావున దళితుల మత స్వేచ్ఛ మీద ఆంక్షలు విధిస్తున్న 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఓసి బీసీ ఎస్టీ మొదలగు సామాజిక వర్గాల వారు నచ్చిన మతాన్ని పాటిస్తే వారి సామాజిక హోదా రద్దు కానప్పుడు ఒక దళితుల సామాజిక హోదా మాత్రమే రద్దు కావడం అనేది వివక్షతకు నిదర్శనం అన్నారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి అంబేద్కర్ స్ఫూర్తికి నిలువెత్తు నిరసనగా నిలబడుతుందని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో కుల నిర్మూలన కోసం కుల వ్యవస్థ రద్దు కోసం సామాజిక అంతరాలు తొలగింపు కోసం ఎంఆర్పిఎస్ ఉద్యమ ప్రయాణాన్ని కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మసపోగు బజార్ మాదిగ, ఉద్యోగ సంఘం నాయకులు రెడ్డి పోగు ప్రకాష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జగ్గుల బజారు మాదిగ, కావూరి మోష మాదిగ, నాయకంటి సూర్యచంద్ర పశువుల దేవదానం, పసుల సిద్ధయ్య, సూరి, లక్ష్మన్న, ల్యాబ్ వెంకటేష్, శివరాజ్, నాయకంటి సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యూటీఎఫ్ ఆధ్వర్యంలో 135 వ బి ఆర్ అంబేద్కర్ జయంతి





**డోన్ టౌన్, ఏప్రిల్ 14,(సీమ కిరణం న్యూస్):** అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా యూటీఎఫ్ డోన్ డివిజన్ ఆధ్వర్యంలో యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు సుబ్బారాయుడు ,జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్యం శెట్టి,జెవివి జిల్లా అధ్యక్షులు రామ మూర్తి,నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులుసర్వజ్ఞమూర్తి,యూటీఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్,యూటీఎఫ్ సీనియర్ నాయకులు కేశవ రెడ్డి ,డోన్ యూటీఎఫ్ గౌరవాధ్యక్షులు మద్దిలేటి డోన్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్యంశెట్టి ,సుబ్బరాయుడు,లతీఫ్ మాట్లాడుతూడాక్టర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న జన్మించారు. ఆయన చిన్నప్పటి నుంచే ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు. అయినప్పటికీ విద్యనే ఆయుధంగా తీసుకుని ప్రపంచంలోనే గొప్ప విద్యావంతులలో ఒకరిగా నిలిచారు.అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించిన ప్రధాన శిల్పి. అందుకే ఆయనను "భారత రాజ్యాంగ పిత"గా పిలుస్తారు. సమాజంలో ఉన్న అన్యాయం, అసమానతలను తొలగించేందుకు ఆయన జీవితాంతం పోరాడారు. ముఖ్యంగా దళితుల హక్కుల కోసం ఎంతో కృషి చేశారు.ఆయన మనకు ఇచ్చిన గొప్ప సందేశం -- "విద్య పొందండి, సంఘటితంగా ఉండండి, పోరాడండి". ఈ మాటలు మన జీవితంలో ఎంతో ప్రేరణ కలిగిస్తాయి.మనందరం అంబేద్కర్ ఆశయాలను గౌరవిస్తూ, సమానత్వం మరియు న్యాయం కోసం కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు చంద్రమోహన్,అమీర్ బాషా,ప్రసాద్,రమేష్ నాయుడు, జయగోపాల్, సుధాకర్, అంజనప్ప, కలాం, రఘునాథ్, నాగరాజు, వేణుగోపాల్, కృష్ణ నాయక్, శ్రీనివాస్ రెడ్డి,శివ నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# డోన్ లో సి ఎస్ ఐ చర్చిలో ఘనంగా కన్య మరియమ్మ పండుగ











**డోన్ టౌన్, ఏప్రిల్ 14,(సీమ కిరణం న్యూస్):** డోన్ సీఎస్ఐ చర్చి నందు. సంఘ కాపరి 22 త్యాగరాజు బాబు ఆధ్వర్యంలో సంఘ పెద్దలు కలిసి సంఘముతో కన్య మరియమ్మ పండుగ ఘనంగా జరుపుకున్నారు. రెవరెండ్ సామెల్ పద్మావతి స్పెషల్ స్వీకర్తా వచ్చి గాబ్రియల్ దేవదూత మరియమ్మ తల్లికి ఒక శుభవార్త మనము నీవు గర్భము ధరించేదని తెలిపిన రోజు అని ఈరోజు నుంచి లెక్కేస్తే డిసెంబర్ 25వ తారీకు ఏసుప్రభు వారు జన్మించిన క్రిస్మస్ పండుగ జరుపుకుంటారని అందుకు ముందుగా దేవదూత మరియమ్మ తల్లికి చెప్పిన ఈ శుభవార్త మనల్ని కన్య మరియమ్మ పండుగ జరుపుకుంటారు సంఘంలో స్త్రీలందరూ పాటలు పాడి స్త్రీలలో మరియమ్మ తల్లి ధన్యురాలు అని దేవుడు ఆ తల్లిని ఎన్నుకున్న ఈ రోజుని తలచుకొని పాటలతో దేవుని వాక్యము ప్రార్థన ద్వారా ఘనంగా జరుపుకొని ప్రేమ విందు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ చర్చ్ సెక్రెటరీ షెడ్రక్, ట్రెజరర్ షికామని మరియు కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

# తెలుగు సాహిత్యం ప్రయోగశాలకు వెళ్ళాలంటే..



అటు పాల్కుర్కి సోమనాథుడు, ఇటు పావులూరి మల్లన, నన్నెచోడుడు, వేములవాడ భీమకవి, నన్నయ్య, తిక్కన, ఎర్రన, పోతన, కవయిత్రి మొల్ల, గోన బుద్ధారెడ్డి, శ్రీనాథుడు, చేమకూర వెంకటకవి రంగాజమ్మ%ా% ఇలా చెప్పుకొంటూ పోతే తెలుగు సాహిత్య సుసంపన్న సృష్టికర్తలు, చరిత్రకు ఎక్కినవారి పేర్లను మాత్రమే చెప్పాలంటే పెద్ద ఉద్గ్రంథమే అవుతుంది.ఇక చరిత్రకు ఎక్కని మహోన్నత తెలుగు సాహితీమూర్తుల గురించి చెప్పాలంటే రెండు, మూడు ఉద్గ్రంథాలను రాయవలసి ఉంటుంది. తెలుగు సాహిత్యమూర్తుల పేర్లను అటుంచితే తెలుగు సాహిత్య చరిత్రలో నన్నయ్యకు వచ్చినంత పేరు, ప్రతిష్టలు పావులూరి మల్లనకు రాలేదు. పావులూరి మల్లన కూడా 11వ శతాబ్దంలోనే గణిత సారసంగ్రహం అనే పేరు గల గణిత గ్రంథాన్ని రాశాడని కొందరంటారు. మరికొందరు నన్నయ కంటే పావులూరి మల్లనే ముందంటారు. హితాన్ని కోరే తెలుగు సాహిత్యం పుట్టిన సమయంలోనే విజ్ఞానమయమైన గణిత సాహి త్య తేజం కూడా తెలుగు సాహిత్యాన ఆవిర్భవించింది. అయితే, మన తెలుగు సాహిత్య పండితులు అధిక శాతం పావులూరి మల్లన గురించి, ఆయన ఎప్పటివాడు, ఎక్కడివాడు? ఆయన శైవమతస్థుడా? వైష్ణవ మతస్థుడా? అతను శైవ మతస్థుడనడానికి అతని గణిత గ్రంథంలో కనపడుతున్న సాక్ష్యాలేమిటి? అన్న అంశాల మీద పరిశోధనలు చేసినంతగా అతను తన గణిత గ్రంథంలో స్పృశించిన మహోన్నత గణిత అంశాల మీద పరిశోధన చేయలేదు. తెలుగు సాహిత్యానికి ఉన్న గణిత తేజం అనిర్వచనీయం అని చాటిచెప్పలేదు.

సంస్కృతమున మహా వీరాచార్యుడు రాసిన 'గణిత సార సంగ్రహం' మల్లన రచనకు మాతృక అని కొందరంటారు. అయితే, మల్లన గణిత సార సంగ్రహంలోని పద్ధతులనే తెనిగించారు. వారి గ్రంథంలోని లెక్కలను మల్లన స్వతంత్రంగానే కల్పించారు. మల్లన తమ గణిత గ్రంథాన్ని పది అధ్యాయాలుగా విభజించారు. ఆధునిక గణితాన్ని అబ్బురపరిచే గణింతాంశాలు మల్లన గణితంలో అనేకం ఉన్నాయి. మల్లన గణిత గ్రంథంలోని పది అధ్యాయాలను క్షుణ్ణంగా అభ్యసిస్తే నేటి ఎంసెట్ వంటి అనేక గణిత పరీక్షలను సునాయాసంగా ఎదుర్కొనవచ్చు. ఉదాహరణకు సంకలన వ్యవకలన గుణకార భాగ హార వర్గ వర్గమూల ఘన ఘనమూలాది విషయాలలో పావులూరి మల్లన పద్య రచన ద్రాక్షా కదళీపాకంలా ఉంటుంది. ఘనం, ఘనమూలం కనుగొనడంలో పావులూరి మల్లన అనుసరించిన ఒక పద్ధతి ఆధునిక గణితాన్ని సైతం అబ్బురపరుస్తుంది. 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9 అంకెలు చివరనున్న సంఖ్యల ఘనమూలం కనుగొనాలంటే, ముందుగా 1, 4, 5, 6, 9 అంకెలను ఒక విభాగంగానూ 2, 3, 7, 8 అంకెలను ఒక విభాగంగానూ రాసుకోవాలి. 1, 4, 5, 6, 9 అంకెలు చివరన ఉన్న సంఖ్య ఎంత పెద్దదైనా ఆ సంఖ్యల ఘనమూలం చివర అదే అంకె ఉంటుంది. ఇక 2 చివరన ఉన్న సంఖ్య ఘన మూలం చివరి అంకె 8, 3 చివరన ఉన్న సంఖ్య ఘన మూలం చివరి సంఖ్య 7 ఉంటుంది. అలాగే 8 చివరన ఉన్న ఘనమూలం చివరి అంకె 2, 7 చివరన ఉన్న ఘనమూలం చివరి అంకె 3 ఉంటుంది. ఈ నియమం గుర్తు పెట్టుకొని 1 నుంచి 9 అంకెల ఘనాలు గుర్తుపెట్టుకుంటే చాలు ఎంత పెద్ద ఘన మూలాలనైనా సులభంగా సాధించవచ్చు. 13824 అనే సంఖ్య ఘనమూలం ఎంత అంటే ముందుగా 13824ను మూడు మూడు అంకెలుగా విడగొట్టుకోవాలి. అంటే 13%ా% 824 అని విడగొట్టుకోవాలి. ఇందు 824లో చివరి అంకె 4. కాబట్టి 13824 సంఖ్య ఘనమూలంలో చివరి అంకె 4 అని గ్రహించాలి. ఆపై 13 అనే సంఖ్య 2 ఘనానికి ఎక్కువగా 3 ఘనానికి తక్కువగా ఉన్నది. సమాధానంగా తక్కువ అంకెనే తీసుకోవాలి. ఇక్కడ తక్కువ అంకె 2ను పదుల స్థానంలో ఉంచితే సమాధానం 24 వస్తుంది. 24%శ24శ24=% 13824. ఘన మూల సంఖ్య వందల స్థానంలో ఉంటే ఇలాంటి చిన్న చిన్న సాధనలను మరికొన్నింటిని కలపవలసి ఉంటుంది.

మహా భారతంను మొట్టమొదటగా ఆంధ్రీకరించిన నన్నయ పద్యాలకంటే పావులూరి మల్లన లెక్కల పద్యాలే సులభంగా అర్థమవుతాయి. అయినప్పటికీ పావులూరి మల్లనకు రావలసినంత పేరు రాలేదు. పావులూరి మల్లన గణిత సమస్యలను నేటి 6వ తరగతి గణిత పాఠ్యాంశాలలో ప్రవేశపెట్టవచ్చును కూడా. వీటి వల్ల విద్యార్థులకు గణన సామర్థ్యం పెరగటమే గాక గణన వేగం కూడా పెరుగుతుంది. అంతేకాకుండా తక్కువ సమయంలో ఎక్కువ గణితం నేర్చుకునే సామర్థ్యం పిల్లలకు అలవడుతుంది. ఇలా మన తెలుగు పద్యాలలో గణితాన్ని అభ్యసించడం వల్ల విద్యార్థులకు ఏకకాలంలో తెలుగు భాష మీద పట్టు, గణితం మీద పట్టు రావడమే గాక విజ్ఞానాత్మక తెలుగు పారిభాషిక పద సృష్టి చేసుకునే సామర్థ్యం విద్యార్థులకు అలవడుతుంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com